అరాచకాల వల్లే బీఆర్ఎస్‌కు

అధికారం దూరం

అధికార దాహం ఎవరికుందో ప్రజలకు తెలుసు

ఎంపీ చామల వ్యాఖ్యలు

హైదరాబాద్, జూలై 13 (తెలుగుప్రభ): రక్త దాహం, అధికార దాహం, ధన దాహం ఎవరికి ఉందో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అరాచకాలు, అవినీతి కారణంగానే ప్రజలు ఆ పార్టీని అధికారానికి దూరం చేశారని ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీయేనని పేర్కొన్న చామల.. తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన బలిదానాలకు కారణం ఎవరో బీఆర్ఎస్ నాయకత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో విద్యార్థులు, యువతను తప్పుదోవ పట్టించి బలిదానాలకు కారణమయ్యారని ఆరోపించారు. తెలంగాణ వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని కేసీఆర్ ఇచ్చిన హామీ ఏమైందని చామల ప్రశ్నించారు. తెలంగాణకు వాచ్‌మన్‌లా ఉంటానని చెప్పిన కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేశారని, ప్రస్తుతం ఆ ప్రాజెక్టు పరిస్థితి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. పదేళ్ల పాలనలో దక్షిణ తెలంగాణకు ఉపయోగపడే ఒక్క ప్రధాన సాగునీటి ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదని ఆరోపించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కేటీఆర్ పాత్ర ఏమిటో ప్రజలకు తెలుసని చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఉద్యమకారుడు కేకే మహేందర్ రెడ్డి రాజకీయంగా నష్టపోయిన తర్వాతే కేటీఆర్ ఎమ్మెల్యేగా ఎదిగారని ఆయన వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్‌లో సైలెంట్ ఆపరేషన్

అసంతృప్తులపై హైకమాండ్ నిఘా!

మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా నాయకుల పనితీరుపై ప్రత్యేక నివేదికలు

స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే పార్టీ ప్రక్షాళనకు రంగం సిద్ధం

అసంతృప్తి నేతలతో విడతల వారీగా చర్చ

క్రమశిక్షణ విషయంలో రాజీలేదన్న సంకేతాలు

హైదరాబాద్, జూలై 13 (తెలుగుప్రభ): రాష్ట్ర కాంగ్రెస్‌లో 'సైలెంట్ ఆపరేషన్' ప్రారంభమైంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నేతల మధ్య నెలకొన్న కోల్డ్ వార్‌పై ఢిల్లీ పెద్దలు దృష్టి సారించారని తెలుస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా స్థాయి నాయకుల పనితీరుపై రహస్యంగా ప్రత్యేక నివేదికలు (ఇంటెలిజెన్స్ రిపోర్ట్స్) తెప్పించుకుంటున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి ముందే పార్టీని పూర్తిగా ప్రక్షాళన చేసి, కేడర్‌లో జోష్ నింపడమే లక్ష్యంగా హైకమాండ్ అడుగులు వేస్తోంది. విశ్వసనీయ సమాచారం మేరకు పార్టీలో ఎవరు ఎలా పనిచేస్తున్నారు? ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి ఎవరు తీసుకెళ్తున్నారు? ఎవరిపై స్థానిక స్థాయిలో అసంతృప్తి ఉంది? వంటి అంశాలపై పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్, రాష్ట్ర నాయకత్వం సమన్వయంతో మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు, కీలక నాయకుల పనితీరుపై జిల్లా వారీగా నివేదికలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

నివేదికల ఆధారంగానే నిర్ణయాలు

ఈ నివేదికల ఆధారంగానే భవిష్యత్‌లో పార్టీ పదవులు, కార్పొరేషన్ చైర్మన్ పోస్టులు, ఇతర నామినేటెడ్ అవకాశాలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇటీవల కొందరు నేతలు ప్రభుత్వ నిర్ణయాలపై పరోక్షంగా అసంతృప్తి వ్యక్తం చేయడం, మీడియా వేదికగా వ్యాఖ్యలు చేయడం అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు సమాచారం. అందుకే బహిరంగ విమర్శలకు చెక్ పెట్టడంతో పాటు, పార్టీ వేదికల్లోనే అభిప్రాయాలు చెప్పాలని స్పష్టమైన సందేశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు రెండో విడత కార్పొరేషన్ నియామకాలను కూడా పార్టీ బలోపేతానికి ఆయుధంగా ఉపయోగించాలని కాంగ్రెస్ యోచిస్తోంది. కేవలం సీనియారిటీ కాకుండా, పార్టీ కోసం పనిచేసిన వారు, ప్రజల్లో చురుకుగా ఉన్న నాయకులు, యువత, సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యం ఇచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

స్థానిక సంస్థల ఎన్నికల ముందే..

త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. పార్టీ పునాదులను పటిష్టం చేయాలంటే క్షేత్రస్థాయిలో మార్పులు తప్పవని భావిస్తోంది.ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే నిష్క్రియంగా ఉన్న నాయకులను తప్పించి, యాక్టివ్ నేతలకు బాధ్యతలు అప్పగించనున్నారు. అసంతృప్త నేతలతో విడతల వారీగా చర్చలు జరిపి, వారి సమస్యలను పరిష్కరించేందుకు ఒక ప్రత్యేక కమిటీ రంగంలోకి దిగనుంది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పదవులు ఆశించిన పలువురు నాయకులు అసంతృప్తితో ఉన్నారని పార్టీ గుర్తించింది. ఇటీవల కొందరు నేతలు బహిరంగంగానే అసంతృప్తిని వ్యక్తం చేయడంతో హైకమాండ్ అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో అసంతృప్తి నేతలను విడతల వారీగా పిలిచి వారి అభిప్రాయాలు తెలుసుకుని సమస్యలను పరిష్కరించే ప్రయత్నం జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలో ముఖ్యనేతల మధ్య నెలకొన్న పంచాయితీలపై దృష్టి సారించి అగ్రనేతలను రంగంలోకి దింపిన విషయం తెలిసిందే.

మంత్రుల పనితీరుపైనా సమీక్ష

ప్రభుత్వంలో ఉన్న మంత్రుల పనితీరుపైనా ప్రత్యేకంగా ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నట్లు సమాచారం. శాఖల పనితీరు, ప్రజలకు అందుబాటు, ఎమ్మెల్యేలతో సమన్వయం, జిల్లాల్లో పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ కంటే ఎవరూ ఎక్కువ కాదు అనే బలమైన సంకేతాన్ని క్యాడర్‌కు పంపాలని ఢిల్లీ పెద్దలు నిర్ణయించారు. బహిరంగంగా విమర్శలు చేసే వారిని, సొంత పార్టీ లైన్‌కు వ్యతిరేకంగా వెళ్లే వారిని ఇకపై సహించేది లేదని స్పష్టం చేశారు. కొన్ని జిల్లాల్లో పార్టీ ఆశించిన స్థాయిలో చురుకుదనం కనిపించడం లేదని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. అవసరమైతే జిల్లా స్థాయి పార్టీ బాధ్యతల్లో మార్పులు చేసే అవకాశాన్ని కూడా పూర్తిగా కొట్టిపారేయలేమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

కఠిన నిర్ణయాలు

ఎంతటి వారైనా సరే, క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడితే సస్పెన్షన్ వేటు తప్పదనే సంకేతాలు పంపుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు కూడా ఈ నివేదికల ఆధారంగానే జరుగుతుందని లీకులు ఇస్తున్నారు. పార్టీ హైకమాండ్ చేపట్టిన ఈ 'సైలెంట్ ఆపరేషన్' రాబోయే రోజుల్లో ఎలాంటి రాజకీయ మార్పులకు దారితీస్తుందో చూడాలి. ఎన్నికల ముంగిట పార్టీని గాడిన పెట్టేందుకు అధిష్టానం వేస్తున్న వ్యూహాలు ఎంత వరకు పారుతాయో అన్నది వేచి చూడాల్సిందే.

షాబాద్ ఘటనపై బీఆర్ఎస్ రాజకీయం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

హైదరాబాద్, జూలై 13 (తెలుగుప్రభ): షాబాద్ ఘటన అత్యంత విషాదకరమని, రాష్ట్ర ప్రజలందరినీ కలచివేసిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించిందని, పూర్తి స్థాయి విచారణ జరపాలని డీజీపీ, కలెక్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు తెలిపారు. సోమవారం సీఎల్పీ మీడియా సెంటర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఘటనలో పోలీసుల నిర్లక్ష్యం పై కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సంబంధిత ఎస్ఐని సస్పెండ్ చేయడంతో పాటు సీఐకి నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. బాధితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని స్పష్టం చేశారు. ఈ ఘటనను కూడా బీఆర్ఎస్ రాజకీయాలకు ఉపయోగించుకోవడం బాధాకరమని ఆది శ్రీనివాస్ విమర్శించారు. కేటీఆర్, హరీశ్‌రావు, జగదీష్ రెడ్డి, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధితులకు అండగా నిలవాల్సిన సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలోనూ అనేక దారుణ ఘటనలు జరిగాయని ఆది శ్రీనివాస్ గుర్తుచేశారు. దిశ ఘటన, న్యాయవాది వామనరావు దంపతుల హత్యలు, హాజీపూర్ హత్యలు వంటి సంఘటనలను ప్రస్తావిస్తూ, అప్పట్లో తాము రాజకీయాలు చేయలేదన్నారు. 2014 నుంచి 2023 వరకు రాష్ట్రంలో 8,742 హత్య కేసులు, 18,246 అత్యాచారాలు, 1,30,521 దొంగతనాలు, 469 డెకాయిటీలు, 5,051 రాబరీ కేసులు నమోదయ్యాయని వివరించారు. రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్ రహిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కఠిన చర్యలు తీసుకుంటున్నారని ఆది శ్రీనివాస్ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై స్పందిస్తూ, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) సూచనల మేరకే ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు.

IN THE COURT OF THE HON'BLE V- SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. No. 488 OF 2026

Between:
Smt. Sanibelli Radhika ....Plaintiff
AND
Office of the Tahsildar Musheerabad Mandal & All Concerned ...Defendants
To
2.All Concerned ....Defendant No.2

This is to inform All Concerned that the Plaintiff herein has filed the above-mentioned suit seeking a Declaration, declaring the Legal Heirs of Late. Goura Bhargava, husband of the Plaintiff, who expired on 14-02-2026. Therefore, if any person has any claim, right, title, interest or objection are hereby directed to appear before the above-mentioned court either in person or through counsel on **17-08-2026 at 10:30 am** without fail, else the matter will be decided as per law.

// BY ORDER OF THE HON'BLE COURT //

SHAIK MAHBOOB
MOHD ZAHEER AHMED
ADVOCATES
Office: 10-5-28/302, Madina Gulshan Apartment, Ahmed Nagar Road, Masabtank, Hyderabad-500028. Ph:7097864545, Email:mdsalman.king@gmail.com

భద్రాద్రి రామయ్య సన్నిధిలో వీహెచ్ మౌనదీక్ష

అవినీతి ఆరోపణలపై సీబీఐ విచారణ జరపాలి

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వీహెచ్ డిమాండ్

భద్రాచలం, జూలై 13 (తెలుగుప్రభ): అయోధ్య శ్రీరామ మందిరంలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినీతి అంశంపై నిరసన వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు రామయ్య సన్నిధిలో మౌనదీక్ష చేపట్టారు. ఈ మౌనదీక్షకు సంఘీభావం తెలుపుతూ భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. శ్రీరామ మందిర నిర్మాణం వంటి పవిత్ర కార్యక్రమంలో అయోధ్య శ్రీరామ మందిరంలో జరుగుతున్న అవకతవకలు ఆరోపణలు పై భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే ఏ అవకతవకలైనా వెలుగులోకి తీసుకువచ్చేందుకు సీబీఐ విచారణ చేసి బాధ్యులపై చర్య లు తీసుకోవాలని వీహెచ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

పబ్లిసిటీ కోసమే కేటీఆర్, హరీశ్ పాకులాట

మంత్రి వివేక్ వెంకటస్వామి

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, జూలై 13 (తెలుగుప్రభ): మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు కేవలం పబ్లిసిటీ కోసమే పాకులాడుతున్నారని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి విమర్శించారు. సోమవారం సిరిసిల్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలపై మాట్లాడాలని, వివిధ అంశాలపై అసెంబ్లీలో చర్చించాలని సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ కు ఎన్నోసార్లు సూచించినా పట్టించుకోలేదని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ సుదీర్ఘ కాలం తర్వాత తన మనవడు కోసం ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చారని పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత హోదాలో సీఎం కేసీఆర్ ఒక్క మాట కూడా మాట్లాడలేదని, కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్, హరీశ్ రావు వాస్తవాలు మాట్లాడకుండా కేవలం పబ్లిసిటీ కోసం మాత్రమే పాకులాడుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ ఇంజినీర్ కాదని, ప్రాజెక్టు దెబ్బతిన్నందున నీళ్లు నింపవద్దని కేంద్ర కమిటీ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అంత నమ్మకం ఉంటే ఢిల్లీకి వెళ్లి నీళ్లు నింపడానికి అనుమతి తీసుకురావాలని సూచించారు. బీఆర్ ఎస్ హయాంలో కల్వకుంట్ల కుటుంబం కమిషన్ల కోసమే పాలన సాగిందని విమర్శించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

केनरा बैंक కెనరా బ్యాంక్ A Government of India Undertaking | सिंडिकेट Syndicate
సీతారాంబాగ్ బ్రాంచ్
డి.నెం. 14/1-326, గ్రౌండ్ ఫ్లోర్, అగాపురా
హైదరాబాద్ - 500001

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేదీ & సమయం: 29-07-2026, ఉ.11.30 గం.ల నుండి మ.12.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేంతవరకు ఒక్కొక్కటి 5 నిమిషాల కాలవ్యవధి యొక్క అపరిమిత పొడిగింపుతో)
బయానా చెల్లింపునకు ఆఖరు తేదీ: 28-07-2026న సా. 5.00 గం.ల

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(4) క్రింద ప్రకటన.

కెనరా బ్యాంక్‌కు బకాయిలు ప్లస్ దాని మీద వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు రాబట్టుకోవడానికి, సెక్యూరిటీ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, **కెనరా బ్యాంక్, మెహిదీపట్నం బ్రాంచ్** యొక్క అధీకృత అధికారికి **నిర్మాణాత్మకంగా / భౌతికంగా స్వాధీనం** చేపట్టిన దిగువ తెల్పిన స్థిరాస్తిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే పద్ధతి"** మీద విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు గ్యారంటార్ (లు)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ కె. లక్ష్మీ నారాయణ, తండ్రి కె. పాపయ్య, ఫ్లాట్ నం. 304, 3వ అంతస్తు,(శ్రీ రామ రెసిడెన్సీ, సర్వే నం. 472/బి, బాచుపల్లి గ్రామం, కుత్బుల్లాపూర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 500055. **హామీదారు:** (శ్రీ బహనూర్ సురేందర్ రెడ్డి, తండ్రి కృష్ణా రెడ్డి, 11-75, సంజయ్ గాంధీ నగర్,కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 500055.

(09.07.2026) నాటికి మొత్తం కాంట్రాక్చువల్ బకాయిలు: 09.07.2026 నాటికి **రూ. 2,85,286.86 (రెండు లక్షల ఎనభై ఐదు వేల రెండు వందల ఎనభై ఆరు రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే)** మరియు వాటిపై బ్యాంక్ ఛార్జీలు.

ఆస్తి వివరాలు మరియు పూర్తి వివరణ

కె. లక్ష్మీ నారాయణ పేరున గల రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, బాచుపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నం. 472/బి లోని ఖాళీ భూమిపై కూల్చివేసిన ఇళ్ల నెం.లు.1-126, 1-127 నంబర్లు గల, "శ్రీ రామ్ ఆర్కేడ్" యొక్క (మొత్తం 625 చదరపు గజాల విస్తీర్ణంలో) 25 చదరపు గజాలు లేదా 20.09 చదరపు మీటర్ల అవిభాజ్య భూమి వాటాతో పాటు 1000 చదరపు అడుగుల నిర్మిత ప్రాంతం (కామన్ ఏరియాతో సహా) లోని ఫ్లాట్ నం. 304 (మూడవ అంతస్తులో) యావత్తు.**సరిహద్దులు: భూమి సరిహద్దులు:** ఉత్తరం: ఎన్. బలవంత & సోమయ్యల భూమి, దక్షిణం: 30'0" వెడల్పు రోడ్డు, తూర్పు: ఎం.పెంటయ్య భూమి, పడమర: ఎం.రాజు మరియు ఎన్. ఆదినారాయణల భూమి. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం:ఖాళీ స్థలం, తూర్పు: లిఫ్ట్, స్టెయిర్‌కేస్ మరియు కారిడార్, పడమర: ఖాళీస్థలం. **సిఐఆర్ఎస్ఎఐ ఐడి:400037098215**

రిజర్వు ధర : రూ. 28,33000/- | **ఇఎండి: రూ. 2,83,300/-** | **బిడ్ పెంపుదల: రూ.15,000/-**

ఆస్తిని అధీకృత అధికారి యొక్క ముందస్తు అనుమతితో 27.07.2026 ఉ.11.00 గం నుండి మ.3.00 గం.ల మధ్యన తనిఖీ చేసుకోవచ్చును.

***బ్యాంకుకు తెలిసినంత వరకు ఎటువంటి రుణభారాలు లేవు. *ఆస్తి బ్యాంక్ యొక్క నిర్మాణాత్మక/ భౌతిక స్వాధీనంలో కలదు.**
రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని, నేరుగా మెసర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క (బాంక్‌నెట్) పోర్టల్‌లోని ఇ-వ్యాలెట్‌లో జమ చేయాలి; లేదా ఆ పోర్టల్‌లో చలాన్‌ను రూపొందించుకుని, అందులో పేర్కొన్న ఖాతా వివరాలకు **NEFT/RTGS** ద్వారా బయానాని జమ చేయాలి. వేలం ప్రక్రియ **https://baanknet.com** అనే ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నిర్వహించబడుతుంది. మాన్యువల్ బిడ్డింగ్ ప్రక్రియ, బిడ్డర్ నమోదు మరియు ఇఎండి చెల్లింపు కోసం దయచేసి **https://baanknet.com** ఆన్‌లైన్ పోర్టల్‌ను సందర్శించండి. సంప్రదించవలసిన నంబర్: 8291220220, ఈ-మెయిల్: **support.baanknet@psballiance.com** అమ్మకానికి సంబంధించిన పూర్తి నిబంధనలు మరియు షరతుల కోసం, కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ **(www.canarabank.com)** లో అందుబాటులో ఉన్న "ఇ-వేలం" లింక్‌ను చూడగలరు లేదా పని దినాలలో కార్యాలయ వేళల్లో అధీకృత అధికారి/ బ్రాంచ్ ఇంచార్జి **ఎం.నాగేందర్, సీతారాంబాగ్ బ్రాంచ్, కెనరాబ్యాంక్ ఫోన్: 9959637989/ఆర్‌టీఓ, టీమ్-9440905203,** ఈ-మెయిల్: **cb13011@canarabank.com/ rohyd3rec@canarabank.com/** వారిని సంప్రదించవచ్చును.

తేది: 09-07.2026, ప్రదేశం: హైదరాబాద్ | అధీకృత అధికారి, కెనర్యాబ్యాంక్

ప్రజలకు చేరువగా యునాని వైద్య సేవలు

నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి

ఖాళీల భర్తీకి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

నిజామియా టిబ్బీ కాలేజీ, జనరల్ హాస్పిటల్ అభివృద్ధికి ప్రాధాన్యం

అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు

హైదరాబాద్, జూలై 13 (తెలుగుప్రభ): యునాని వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేసి, నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సోమవారం సెక్రటేరియట్‌లో ఆయుష్ శాఖ పనితీరు, నిజామియా టిబ్బీ ఆస్పత్రుల్లో అందుతున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, నిర్మాణ పనులు, భవిష్యత్ కార్యాచరణపై ఆయన సమగ్రంగా సమీక్షించారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ నిజామియా టిబ్బీ కాలేజీ, నిజామియా జనరల్ హాస్పిటల్ రాష్ట్ర యునాని వైద్య సేవలకు ప్రతిష్టాత్మక సంస్థలని మంత్రి పేర్కొన్నారు. వాటి అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. హాస్పిటల్‌లో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఓపీ బ్లాక్, ఫార్మసీ భవనం పనులను వేగవంతం చేయాలని టీజీఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజినీర్‌ను మంత్రి దామోదర ఆదేశించారు. వచ్చే జనవరి నాటికి నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు.

యునాని డ్రగ్ తయారీ యూనిట్ ఏర్పాటు

హాస్పిటల్‌లో డాక్టర్లు, టీచింగ్ ఫాకల్టీ, ఇతర సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల వైద్య సేవలు, విద్యా కార్యకలాపాలపై ప్రభావం పడకుండా వెంటనే ఖాళీల భర్తీకి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి మంత్రి సూచించారు. యునాని డిస్పెన్సరీలు, హాస్పిటల్స్‌లో అవసరమైన మందులు, పరికరాలు, మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి యునాని డ్రగ్ తయారీ యూనిట్ ఏర్పాటుకు సిద్ధం చేసిన ప్రాజెక్టు ప్రతిపాదనను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. మౌలాలిలోని ప్రభుత్వ యునాని డిస్పెన్సరీ భవనానికి సంబంధించిన సమస్యలను పరిశీలించి, అక్కడ యునాని వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు, నిజామియా టిబ్బీ హాస్పిటల్ సూపరింటెండెంట్, శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

96.81 లక్షల మందికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

పిల్లల్లో నులిపురుగుల (నట్టలు) నివారణకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆల్బెండజోల్ ట్యాబ్లెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ స్కూల్ పిల్లలకు మంత్రి ట్యాబ్లెట్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో జరుగుతున్న ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని మంత్రి కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 1 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సున్న 96,81,855 మంది చిన్నారులు, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేయనున్నారు. ఏ కారణంతోనైనా మాత్ర వేయించుకోలేకపోయిన పిల్లలకు ఈ నెల 20న మాప్‌అప్ కార్యక్రమం ద్వారా తప్పనిసరిగా మాత్రలు వేయనున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, హైదరాబాద్ డీఎంహెచ్‌వో డాక్టర్ పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

మచిలేశ్వరస్వామిని దర్శించుకున్న పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు



హైదరాబాద్, జూలై 13 (తెలుగుప్రభ): రంగారెడ్డి జిల్లా మంచిరేవులలోని ప్రసిద్ధ మచిలేశ్వర స్వామి – వీరభద్ర స్వామి ఆలయాన్ని పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని మహేశ్ కుమార్ గౌడ్ ప్రార్థించారు. అనంతరం భక్తులు ఆత్మీయంగా పలకరించారు.

CAPITALINDIA Rediscover Business
క్యాపిటల్ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయము: 701, 7వ అంతస్తు, అగర్వాల్ కార్పొరేట్ టవర్, ప్లాట్ నెం. 23, డిస్ట్రిక్ట్ సెంటర్, రాజేంద్ర ప్లేస్, న్యూ ఢిల్లీ-110008

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం 30 రోజుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.
దిగువ వివరించిన రుణగ్రహీతలు మరియు గ్యారంటార్(ల) నుండి క్యాపిటల్ ఇండియా ఫైనాన్స్‌లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న దిగువ పేర్కొన్న బకాయిలు మరియు చెల్లింపుతేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులను రాబట్టుకొనుటకు, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేయబడిన, క్యాపిటల్ ఇండియా ఫైనాన్స్‌లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోబడినట్టి దిగువ వివరించిన స్థిరాస్తులను దిగువ తెలిపిన తేదీ మరియు సమయానికి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "అక్కడ ఏమున్నదో అది"** మరియు **"అక్కడ ఏమున్నదో సరే పద్ధతి"** మీద విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు గ్యారంటార్ (లు)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

రుణగ్రహీత(లు)/ గ్యారంటార్(ల)/ రుణ ఖాతా నం.	డిమాండ్ నోటీస్ తేదీ మరియు మొత్తం	స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర,ఇఎండి మరియు ఇఎండి దాఖలుకు ఆఖరి తేది	ఇ-వేలం తేదీ మరియు సమయం
1. మెస్సర్స్ దుర్గా హజారీ భవన్ (దాని యజమాని ద్వారా) శ్రీ దుర్గేష్ సింగ్, తండ్రి శ్రీ లఖన్ సింగ్ 2.శ్రీమతి బబితా బాయి భర్త శ్రీ దుర్గేష్ సింగ్, రుణ ఖాతా నం. NLNLAPHDB0040395	డిమాండ్ నోటీసు తేదీ: 22.01.2026 మరియు 21.01.2026 నాటికి మొత్తం రూ. 1,07,42,798/- (ఒక కోటి ఏడు లక్షల నలభై రెండు వేల ఏడు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) పూర్తి చెల్లింపు తేదీ వరకు వర్తించే వడ్డీతో సహా.	తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ 50006, అప్పర్ ధూల్‌పేట్ వద్ద విస్తీర్ణం 1100 చ.గజాలు లేదా 919.6 చ.మీటర్లు, మునిసిపల్ నెం.లు: 13-1-1139/ఎ (పిటిఐఎన్ నెం.1071316212) గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారు, దక్షిణం: దాతకు చెందిన ఆస్తి, తూర్పు: రోడ్డు, పడమర: పొరుగువారి ఆస్తి.	రిజర్వు ధర: రూ. 3,52,00, 000/- (రూపాయలు మూడు కోట్ల యాభై రెండు లక్షలు మాత్రమే) ఇఎండి : రూ. 35,20,000/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల ఇరవై వేలు మాత్రమే) పెంపుదల మొత్తం : రూ. 3,52, 000/- (రూపాయలు మూడు లక్షల యాభై రెండు వేలు మాత్రమే) ఇఎండి చెల్లింపుకు ఆఖరి తేదీ: 21.08.2026	తేదీ: 25.08.2026 సమయం: ఉ.11.00 నుండి సా.2.00 వరకు (ప్రతీ 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)

ఇ-వేలం https://bankauctions.in లో మెస్సర్స్ 4క్లోజర్ ద్వారా "ఆన్‌లైన్"లో నిర్వహించబడుతుంది. అమ్మకానికి సంబంధించిన పూర్తి నిబంధనలు మరియు షరతుల కోసం మెస్సర్స్ 4క్లోజర్‌ను సంప్రదించండి (హెల్ప్‌లైన్ నంబర్లు: ల్యాండ్‌లైన్ 040-23736405; 8142000061/2, info@bankauctions.in, శ్రీ నితీష్ పవార్, 8142000725, nitesh@bankauctions.in, శ్రీ శైలేంద్ర కుమార్, 8142000030, shailendra@bankauctions.in లేదా https://bankauctions.in లింక్‌ను చూడగలరు.
మరిన్ని వివరాల కోసం క్యాపిటల్ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్‌కి చెందిన, శ్రీ సందీప్ కుమార్, సీనియర్ మేనేజర్, మొబైల్: 7053016294, ఈమెయిల్: sandeepk.kumar@capitalindia.com, మనోజ్ కుమార్ వికె, ఏరియా క్రెడిట్ మేనేజర్- కలెక్షన్ మొబైల్ నెం-7396621948, ఈమెయిల్: manojkumar.vk@capitalindia.com; మరియు నర్సింగ్‌రావు, అసిస్టెంట్ కలెక్షన్ మేనేజర్- కలెక్షన్ మొబైల్ నెం- 9966178576, ఈమెయిల్: narsing.rao@capitalindia.com వారిని సంప్రదించండి.

తేదీ:13.07.2026 ప్రదేశం: హైదరాబాద్ (తెలంగాణ) | **సం/- అధీకృత అధికారి క్యాపిటల్ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్**

Mahindra FINANCE
రిజిస్టర్డ్ ఆఫీస్: గేట్‌వే బిల్డింగ్, అపోలో బందర్, ముంబయి-400001.
కార్పొరేట్ ఆఫీస్: బి వింగ్, 3వ అంతస్తు, అగస్త్య కార్పొరేట్ పార్క్, పిరమల్ అమిటి బిల్డింగ్, సుందర్ బాగ్ లేన్, కమాని జంక్షన్, కుర్లా, వెస్ట్ ముంబయి-400070.

SARFAESI యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్

ఈ క్రింద తెల్పిన రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులు అయిన మీరు మీ స్థిరాస్తులను తనఖా పెట్టుట ద్వారా **మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** నుండి రుణ సదుపాయము పొందినారు. అనంతరం మీరందరు బకాయి చెల్లించడంలో విఫలమైనందున మీ రుణ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించినారు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 2తో చదువబడుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క సెక్యూరిటీ క్రెడిటార్‌గా కాలం నెం.1లో తెల్పిన రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులను నోటీస్ తేదీ నుండి 60 రోజులులోగా నోటీసులోని తెల్పిన బకాయి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులను కోరడమైనది.

రుణగ్రహీత/ సహ రుణగ్రహీత/ గ్యారంటార్/ తనఖాదారు పేరు	రుణ ఖాతా నెం. & రుణ మొత్తం	అమలు చేయుటకు సిద్ధం చేసిన సెక్యూరిటీ వివరములు	ఎన్‌పిఎ తేది & డిమాండ్ నోటీస్ తేది	తేదీ నాటికి బకాయి మొత్తం రూ...లలో
1. మెస్సర్స్ సంతోష్ సా మిల్ (రుణగ్రహీత) 2. శ్రీ పొదకండ్ల శ్రీనివాస్ (సహ-రుణగ్రహీత 1) 3. శ్రీమతి పొదకండ్ల సంధ్య (సహ-రుణగ్రహీత 2)	మంజూరైన లెటర్ రిఫరెన్స్ నెం.9374428 తేది: 28.12.2018 ఖాతా నం./కాంట్రాక్ట్ నం. ISBL00119166831 రుణ మొత్తం రూ.10,00, 000/- (రూపాయలు పది లక్షలు మాత్రమే)	**తాకట్టు పెట్టబడిన స్థిరాస్తి వివరాలు: ఐటం నం.1** – ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, ముదిగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని ముదిగొండ రెవెన్యూ గ్రామం, సర్వే నం. 33/ఎఎ (మింజుమలే)లో ఉన్న 1210.00 చదరపు గజాలు ఎ.0-10 గుంటలకు సమానమైన ఖాళీ ఇంటి స్థలం యావత్తు. సరిహద్దులు: తూర్పు: గొట్టెముక్కల వెంకటేశ్వర్లు భూమి; పడమర: వెంపాటి ఆది నారాయణ భూమి; ఉత్తరం: 18 అడుగుల వెడల్పు రోడ్డు; దక్షిణం: వెంపాటి సీతమ్మ భూమి.	ఎన్‌పిఎ తేది: 08.08.2019 డిమాండ్ నోటీస్ తేది: 06.07.2026	25 మే 2026 నాటికి రూ. 26,79,835.77/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల డెబ్బై తొమ్మిదివేల ఎనిమిది వందల ముప్పై ఐదు మరియు డెబ్బై ఏడు పైసలు మాత్రమే)
1. మెస్సర్స్ స్టాండర్డ్ ఎలక్ట్రికల్స్ (రుణగ్రహీత) ప్రొప్రైటర్ ముజీబుద్దీన్ మహమ్మద్ (రుణగ్రహీత) 2. శ్రీ ముజీబుద్దీన్ మహమ్మద్ (సహ-రుణగ్రహీత 1) 3. శ్రీమతి యాస్మిన్ సుల్తానా (సహ-రుణగ్రహీత 2)	మంజూరైన లెటర్ రిఫరెన్స్ నెం.0009372835 తేది: 07.11.2018 ఖాతా నం./కాంట్రాక్ట్ నం. ISBL0011164069 రుణ మొత్తం రూ.10,00, 000/- (రూపాయలు పది లక్షలు మాత్రమే)	**తాకట్టు పెట్టబడిన స్థిరాస్తి వివరాలు: ఐటం నం. 1** - కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండలం, మానకొండూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మానకొండూరు గ్రామం, సర్వే నం. 1164లో ఉన్న 939.00 చదరపు గజాలు లేదా 788.36 చదరపు మీటర్ల ఖాళీ స్థలం యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 30'-00" వెడల్పు రోడ్డు; **పడమర:** గౌడ శారద భూమి మరియు 30'-0" వెడల్పు రోడ్డు; **ఉత్తరం:** గౌడ శారద మరియు ఇతరుల భూమి; **దక్షిణం:** కలువల లక్ష్మి భూమి.	ఎన్‌పిఎ తేది: 09.04.2020 డిమాండ్ నోటీస్ తేది: 06.07.2026	25 మే 2026 నాటికి రూ. 21,50,062.76/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల యాభై వేల అరవై రెండు మరియు డెబ్బై ఆరు పైసలు మాత్రమే)

ఈ నోటీసు ద్వారా తదుపరి కాలం నెం.1లో తెల్పిన రుణగ్రహీత/సహరుణగ్రహీత/ హామీదారు & తనఖాదారులకు తెలియజేయడమేమనగా కాలం నెం.5లో చూపిన బకాయి మొత్తమును చెల్లించమని కోరుతూ కాలం నెం.5లో సూచించిన తేదీ నాటికి సంబంధిత రుణ ఖాతాకు సంబంధించి మీరు చెల్లించవలసిన మొత్తమును నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులు లోగా చెల్లించమని సంబంధిత రుణగ్రహీత / సహ రుణగ్రహీతలకు తెలియజేయడమైనది. ఒకవేళ చెల్లింపు తేదీ లోగా రావలసిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ మరియు ఇతర మొత్తములతో చెల్లించుటలో విఫలమైనచో **మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారు కాలం నెం.3లో తెల్పిన వివరించిన ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్ కొరకు తదుపరి చర్య తీసుకొనుటకు ముందుకు సాగెదరు. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం ఇతర చట్టం క్రింద సదరు ఫైనాన్షియల్ యొక్క రుణగ్రహీత/సహరుణగ్రహీత/ హామీదారులు & తనఖాదారులపై **మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** లో లభించు ఇతర పరిష్కార మార్గములతో ఈ నోటీసు ప్రచురించడమైనదని గమనించగలరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) ప్రకారం తదుపరిగా మిమ్ములను కోరడమైనది. సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా పైన తెల్పిన సెక్యూరిటీలపై అమ్మకం, లీజు లేదా ఇతర విధమైన బదిలీ చేయుటకు లేదా సెక్యూరిటీతో లావాదేవీ జరుపుటకు మిమ్ములను నిషేధించినారు / నిరోధించినారు.

తేది: 14.07.2026 I ప్రదేశం: తెలంగాణ | **సం/- అధీకృత అధికారి, మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**